www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 14 | సంచిక :3 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27 శుక్రవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3
Volume : 14 | Issue : 3 | Rangareddy | Editor : Yela.Purushotham | 27 Friday, MARCH 2026 | Pages : 4 + | Price : 3/-
Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## విధ్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి



- చింతపల్లి మండల విద్యాధికారి ఎన్.అంజయ్య
- విద్యార్థులు ఇష్టపడి చదివి వృద్ధిలోకి రావాలి
- కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ ముప్పాల శ్రీశైలం
- ఘనంగా కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల

### వార్షికోత్సవ వేడుకలు

**రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 26 ( నగరనిజం ) :** విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మండల విద్యాధికారి ఎన్.అంజయ్య అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి మండల విద్యాధికారి ఎన్.అంజయ్య, సర్పంచ్ కట్ట మహేష్, ఉపసర్పంచ్ ముప్పాల శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నారాయణ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎన్.అంజయ్య మాట్లాడుతూ... పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పాఠశాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని వృథాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విధ్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై దృష్టి పెట్టలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని కోరారు. ఇష్టపడి చదివి తమ తల్లిదండ్రుకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం ఉప సర్పంచ్ ముప్పాల శ్రీశైలం మాట్లాడుతూ... పాఠశాలలో విధ్యార్థుల సంఖ్యను 37 నుండి 87 కి పెంచడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా భోధన అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అమితంగా ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కోసం అందరూ ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధికి వారి కట్టుబాటు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రమావత్ లక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## శంషాబాద్ పీఎస్‌లో ముగిసిన మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ




- నిందితులు పైలట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలను ఉప్పరపల్లి కోర్టులో హాజరు పరిచిన పోలీసులు
- ఏప్రిల్ 8 వరకు నిందితులకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి
- నిందితులను భారీ భద్రత మధ్యన చర్లపల్లి జైలుకు తరలింపు

**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** తెలంగాణలో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో నిందితుల మూడు రోజుల కస్టడీ ముగిసింది. దీంతో నిందితులు పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలను గురువారం సాయంత్రం శంషాబాద్ పోలీస్ స్టేషన్ నుండి రాజేంద్రనగర్ లోని ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు పోలీసులు. మూడు రోజుల కస్టడీ ముగిసిన నేపథ్యంలో నిందితులకు ఏప్రిల్ 8 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ వద్ద ఫామ్ హౌస్ లో నాలుగు రోజుల క్రితం జరిగిన డ్రగ్స్ పార్టీ గుట్టును ఈగల్ టీం రట్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1 ముద్దాయిగా ఉన్న తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మ తో పాటు మరికొందరిని అరెస్టు చేసిన ఈగల్ టీం.... నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈగల్ టీం దాడులు నిర్వహించినప్పుడు నిందితులు రివాల్వర్ తో కాల్పులు జరపడం పెను సంచలనం సృష్టించింది. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు ప్రధాని నిందితుడు రోహిత్ రెడ్డి తో పాటు రితేష్ రెడ్డి, నమిత్ శర్మ లను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించగా.... మిగతా నిందితులకు నోటీసులు ఇచ్చి పంపించివేసింది. అంతేకాకుండా నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా కొందరికి పాజిటివ్ వచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కేసులు మరింత లోతుగా దర్యాప్తు జరపడానికి నిర్ణయించుకున్న పోలీసులు.... నిందితుల కస్టడీ కోరుతూ నాలుగు రోజుల క్రితం ఉప్పరపల్లి కోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో చర్లపల్లి జైలులో ఉన్న నిందితులు పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి తో పాటు నమిత్ శర్మలను కస్టడీకి తీసుకున్న మొయినాబాద్ పోలీసులు.... గత మూడు రోజులుగా శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్.ఓ.టి కార్యాలయంలో విచారించారు. కేసు దర్యాప్తు కోసం ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ కమీషనర్ సుధీర్ బాబు సారధ్యంలో ప్రత్యేక సిట్ ను ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో నిందితులను ఉంచిన సిట్ బృందం.... వివిధ కోణాల్లో విచారించింది. కమీషనర్ సుధీర్ బాబు తో పాటు డీసీపీ లు యోగేష్ గౌతమ్, శిరీష సారధ్యం లోని సిట్ బృందం మూడు రోజులపాటు విచారించి గురువారం సాయంత్రం 4:30 కు నిందితులను రాజేంద్రనగర్ నుండి ఉప్పరపల్లి కోటలో హాజరు పరిచింది. దీంతో మూడు రోజుల కస్టడీ ముగిసిన నేపథ్యంలో నిందితులకు ఏప్రిల్ 8 వరకు పొడిగిస్తూ ఉప్పరపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు గట్టి భద్రత మధ్యన నిందితులను చర్లపల్లి జైలుకు తరలించారు.





## బండి గోపాల్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత మహబాషా





- అభయాంజనేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా

### నిర్మించారని గోపాల్ యాదవ్ కు బాషా కితాబు

**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ ఇంద్రారెడ్డి కాలనీలో అద్భుత ఆలయాన్ని నిర్మించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పై కాంగ్రెస్ మైనార్టీ సెల్ నేత షేక్ మహబాషా ప్రశంసల జల్లు కురిపించారు. ఈ మేరకు బండి గోపాల్ యాదవ్ తో పాటు ఆయన తండ్రి కి ఘనంగా సన్మానం నిర్వహించారు షేక్ బాషా. రాళ్లగూడ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలో నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని గురువారం నాడు సందర్శించారు కాంగ్రెస్ నేత, ప్రముఖ గ్రానైట్ వ్యాపారి షేక్ మహబాషా. కుమారుడు షేక్ షావలి తో కలిసి ఆలయాన్ని సందర్శించిన బాషా.... బండి గోపాల్ యాదవ్ కృషిని అభినందించారు. బండి గోపాల్ యాదవ్ గొప్ప సంకల్పంతో గ్రామంలో ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన ప్రశంసించారు. అలాంటి కొడుకును కన్న తండ్రి బండి లచ్చయ్య జీవితం ధన్యమైందని షేక్ బాషా ప్రకటించారు. కుల మతాలకు అతీతంగా అందరూ మతసామరస్యంతో జీవించాలన్నదే తల అభిమతమని ఆయన ప్రకటించారు. గతంలో కూడా తాను కుల మతాలకు అతీతంగా వివిధ వర్గాలకు చెందిన ప్రార్థనా మందిరాల నిర్మాణానికి తన వంతు సాయం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బండి గోపాల్ యాదవ్ కృషిని ప్రశంసిస్తూ ఆయనకు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు షేక్ మహబాషా. అదేవిధంగా గోపాల్ యాదవ్ తండ్రి బండి లచ్చయ్య ను సైతం ఆయన ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ





**కొల్లాపూర్ మార్చి 26 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అన్నారం తండ లో స్వయ పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. కలెక్టర్ గా నందిక డీఈఓ గా రిషి, గౌతమ్ ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ కృష్ణమ్మ విద్యార్థులకు రాగి జావా తాగేందుకు స్టీలుగ్లాసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల్య నాయక్ ప్రధానోపాధ్యాయులు బిచ్య ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, చెన్నమ్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా గెలుపొందిన తాడూరి పరమేష్



చౌటుప్పల్ కోర్టు బార్ ఆసోసియేషన్‌లో నిర్వహించిన ఎన్నికలలో 37 మంది న్యాయవాదులు పాల్గొన్నారు. ఎన్నికలలో అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో తాడూరి పరమేష్ ప్రత్యర్థి వాకిటి నరసింహారెడ్డి పై 17 ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పలమటి మహిపాల్ రెడ్డి ప్రత్యర్థి పాల పరమేష్ పై 11 ఓట్ల మెజారిటీ తో గెలుపొందడం జరిగింది. సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ ప్రత్యర్థి జంపాల శ్రీశైలం పై 15 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య ఏకగ్రీవం,కోశాధికారి అల్లి స్వాతి ఏకగ్రీవం, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి ఏకగ్రీవం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశ గోని శ్రీశైలం ఏకగ్రీవం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ ఏకగ్రీవం. ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్య ప్రకటించడం జరిగింది.

# హైదరాబాద్ చేరుకున్న ప్రముఖ ఎన్నారై ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్




● శంషాబాద్ విమానాశ్రయంలో ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్‌కు ఘనంగా స్వాగతం పలికిన నేతలు



**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ ఎన్నారై, అమెరికాలో ప్రముఖ వ్యాపారవేత్త ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్ హైదరాబాద్ చేరుకున్నారు. మూడు నెలల అనంతరం అమెరికా నుండి హైదరాబాద్ చేరుకున్న ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్ కు శంషాబాద్ విమానాశ్రయంలో పలువురు స్థానిక నేతలు ఘనంగా స్వాగతం పలికారు. శంషాబాద్ కు చెందిన ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్ అలియాస్ రఫిక్ బాయ్.... చాలా ఏళ్ల క్రితం అమెరికాకు వలస వెళ్లారు. ఈ మేరకు అమెరికాలోని చికాగోలో స్థిరపడ్డ ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్.... అక్కడ వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. చికాగోలో స్థిరపడ్డ ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్ అమెరికాలో ద్వంద్వ పౌరసత్వం కలిగిన తొలి భారతీయుడు కావడం విశేషం. చికాగోలో వివిధ వ్యాపారాలు సాగించేఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్.... మూడు నెలల అనంతరం హైదరాబాద్ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత అస్లాం ఖాన్ ఆధ్వర్యం లోని పలువురు నేతలు శంషాబాద్ విమానాశ్రయంలో ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్ కు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత విమానాశ్రయం నుండి ఆయన నేరుగా శంషాబాద్ లోని తన నివాసానికి చేరుకున్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆహ్వానించిన మధురానగర్ నేతలు

● ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన మధురానగర్ నేతలు





**రాజేంద్రనగర్, మార్చి 26 (తగరనిజం ప్రతినిధి):** శుక్రవారం నాడు నిర్వహించ తలపెట్టిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుకకు హాజరుకావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మధురానగర్ కాలనీ అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం నాడు మైలార్ దేవ్ పల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలుసుకున్న మధురానగర్ కాలనీ అసోసియేషన్ నేతలు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని మధురానగర్ కాలనీ అసోసియేషన్ నేతలు తోట రాములు, చేవెళ్ల ప్రసాద్, మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి, నామా శేఖర్ గుప్తా, నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, రవి తదితర నేతలు గురువారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అయితే శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో శుక్రవారం నాడు శంషాబాద్ లోని మధురానగర్ కాలనీ పోచమ్మ దేవాలయం ఆవరణలో నిర్వహించ తలపెట్టిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరుకావాలని నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ప్రసాద్ తో పాటు తోట రాములు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ప్రజలందరికీ ' శ్రీరామనవమి ' శుభాకాంక్షలు

● సీతారాముల దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలి

● రాందాస్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( నగరనిజం) :** జీహెచ్ఎంసీ ఆదిభట్ల డివిజన్ పరిధిలోని రాందాస్ పల్లి గ్రామ ప్రజలకు, డివిజన్ ప్రజలందరికీ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామ నవమి అని, రాష్ట్రంలో తెలుగు వాకిళ్ళన్నీ పండుగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికి శుభాలను చేకూర్చాలని, రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని, వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందాలని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమన్నారు. శ్రీరామ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారాముల అనుగ్రహం అందరికీ లభించాలని కోరుకుంటున్నారని చెప్పారు. శ్రీరామనవమి ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సీతారాముల కళ్యాణం భక్తి భావాలతో భక్తులు చేయడం పట్ల దైవ అనుగ్రహం లభిస్తుందని చెప్పారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తి,శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవాలని, శ్రీరాముడి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ ఏడాది ప్రజలకు, రైతులకు అంతా మంచే జరగాలని ఆ సీతారాముల వారిని కోరినట్లు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పునర్విభజనలో కర్మన్‌ఘాట్‌కు ప్రత్యేక నియోజకవర్గం ఇవ్వాలి: నల్ల రఘుమారెడ్డి



**ఎల్‌బీ నగర్, మార్చి 26 (నగర నిజం):** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కర్మన్‌ఘాట్ పేరుతో కొత్త నియోజకవ ర్గాన్ని ఏర్పాటు చేయాలని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎల్‌బీ నగర్ నియోజకవర్గంతో పాటు కొత్తగా హయత్‌నగర్ నియోజకవర్గం, అలాగే మహేశ్వరం నియోజకవర్గాన్ని విభజించి మరో రెండు నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం విభజనలో భాగంగా సరూర్‌నగర్ మండలంలో ఉన్న శ్రీ ధ్యానాంజనేయ స్వామి కొలువుదీరిన పవిత్ర క్షేత్రమైన కర్మన్‌ఘాట్‌ను కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రాంత ప్రజలు కర్మన్‌ఘాట్‌ను అత్యంత పవిత్ర స్థలంగా భావిస్తారని, అందువల్ల కొత్త నియోజకవర్గానికి కర్మన్‌ఘాట్ పేరును నామకరణం చేయాలని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని నల్ల రఘుమారెడ్డి కోరారు.

## కురుమల సమస్యలపై హరీష్ రావును కలిసిన కెవైసిఎస్ నాయకులు

● ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి వినతి

● కెవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ



**ఎల్బీనగర్, మార్చి 26 (నగర నిజం):** కురుమల సమస్యల పరిష్కారం కోసం కెవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ నేతృత్వంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గురువారం రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కురుమ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనాన్ని కురుమ హాస్టల్ విద్యార్థులకే వినియోగించాలనే అంశాన్ని ప్రస్తావించారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవైసిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యం కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్‌బీ నగర్ ఇంచార్జి మల్లేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ నిషేధం

● మెదక్ ఎస్పీ హెచ్చరిక

● ప్లాస్టిక్ బాటిళ్లలో ఇంధనం ప్రమాదకరం

● ప్రజలకు జాగ్రత్త సూచనలు

● పెట్రోల్ బంకుల్లో నిషేధ బోర్డులు తప్పనిసరి

● నెలలో రెండు కొత్త పెట్రోల్ బంకులు ప్రారంభం

**పోలీస్ శాఖ**

మెదక్ బ్యూరో :నగర నిజం :



మెదక్, మార్చి 26: జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో నిల్వ చేయడాన్ని పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఇంధనాన్ని ఈ విధంగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు జరిగే అవకాశం ఉండి ప్రమాదాలకు దారితీస్తుందని చెప్పారు. ఇలాంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు కారణమవుతాయని కూడా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంక్ డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, తమ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు కొత్త పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన ఇంధనం అందిస్తామని ఎస్పీ తెలిపారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతల బృందం

● రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన బండి గోపాల్ యాదవ్



**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** పలువురు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నేతల బృందం శంషాబాద్ పరిధిలోని రాళ్లగూ డ వద్ద అభయాంజ నేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషా బాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, స్థానిక నేతలు జిబి పాపారా యుడు, అంకిత్ తదితరులు గురువారం నాడుఇంద్రారెడ్డి కాలనీలో శ్రీ అభయాంజ నేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇంద్రారెడ్డి కాలనీలో శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, శంషా బాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, జిబి పాపారాయుడు తదితర నేతలు బండి గోపాల్ యాదవ్ కృషిని అభినందించారు. ఆంజనేయ స్వామి కృపతో ప్రజలంతా చల్లంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల బృందాన్ని కాషాయ వస్త్రాలతో ఘనంగా సన్మానించారు శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. అదేవిధంగా ఆలయ వేద పండితులు కాంగ్రెస్ నేతలకు ఆశీర్వచనాలు అందజేశారు.






# శంషాబాద్‌లో మతసామరస్యాన్ని చాటిన కర్నూలు బిడ్డ షేక్ బాషా





- రాళ్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 3 లక్షలకు పైగా విరాళం అందించిన బాషా
- షేక్ మహబాషా ను అభినందిస్తూ ఘనంగా పౌర సన్మానం నిర్వహించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్
- షేక్ బాషా కు ఆశీర్వచనాలు అందజేసిన ఆలయ వేద పండితులు

**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ లో ఓ ముస్లిం మతసామరస్యాన్ని చాటాడు. శ్రీరామనవమి వేళ ఇంద్రారెడ్డి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా 3 లక్షలకు పైగా విరాళం అందించి అందరి చేత ప్రశంసలు అందుకుంటు న్నారు. మరోవైపు బాషా మతసామరస్యాన్ని ప్రదర్శించారం టూ శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆయనకు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. ఆలయ వేద పండితులు బాషా తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ అరుదైన ఘట్టానికి శంషాబాద్ పరిధి రాళ్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వేదికగా మారింది. వివరాల్లోకి వెళితే..... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా లోని ఆదోని ప్రాంతానికి చెందిన షేక్ మహబాషా కుటుంబం 25 ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ ప్రాంతానికి వలస వచ్చింది. ఈ మేరకు దొరికిన చోటల్లా కూలీ నాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగుతూ వచ్చాడు మహబాషా. ఈ విధంగా 15 ఏళ్ల పాటు కాయా కష్టం చేస్తూ వ్యాపార రంగం వైపు అడుగులు వేశాడు మహబాషా. ఈ మేరకు చిన్నగా బండలు, టైల్స్ షాపు నిర్వహిస్తూ వ్యాపార రంగంలో రాణించాడు. ఈ నేపథ్యంలో శంషాబాద్ సమీపంలోని రాళ్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. దాతల సహకారంతో దాదాపు కోటి 30 లక్షలు ఖర్చుచేసి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. అయితే రాళ్లగూడ వద్ద టైల్స్ వ్యాపారం నిర్వహిస్తున్న ఆదోని వాసి షేక్ మహబాషా..... బండి గోపాల్ యాదవ్ విజ్ఞప్తి మేరకు అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసిన బాషా ఒక్కసారిగా చలించి గత స్మృతులను నెమరేసుకున్నారు. ఆలయంలో గ్రానైట్ నిర్మాణానికి తన వంతు విరాళంగా 3.25 లక్షలు భరించడానికి ముందుకు వచ్చారు షేక్ మహబాషా. గ్రానైట్ వేయడానికి 6.50 లక్షలు ఖర్చు అవుతాయని అంచనా వేయడంతో అందులో 50 శాతం ఖర్చును భరించడానికి బాషా ముందుకు వచ్చారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతిలో మీదుగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో ఇక్కడ శుక్రవారం నాడు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్మాణానికి 3 లక్షలకు పైగా విరాళం అందించి మతసామరస్యాన్ని చాటిన కర్నూలు జిల్లా ఆదోని వాసి షేక్ మహబాషా ను గురువారం నాడు ఆలయానికి సాదరంగా ఆహ్వానించారు బండి గోపాల్ యాదవ్. స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం మహబాషా కు బండి గోపాల్ యాదవ్ ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. మరోవైపు భాషా తో పాటు ఆయన కుమారుడు షేక్ షావలి కి ఆశీర్వచనాలు అందజేశారు ఆలయ వేద పండితులు. ప్రతి ఒక్కరు బాషా మాదిరిగా ఆలోచిస్తే సమాజం ఎంతో బాగుపడుతుందని బండి గోపాల్ యాదవ్ అభిప్రాయ పడ్డారు. మతసామరస్యాన్ని చాటిన షేక్ మహబాషా అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన ప్రశంసించారు.



## మాధవనగర్‌లో శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏసీపీ కృష్ణయ్యకు ఆహ్వానం



**ఎల్బీనగర్, మార్చి 26 (నగర నిజం)** ఎల్‌బీ నగర్ ఏసీపీ కృష్ణయ్యను ఆయన కార్యాలయంలో కలిసి, ఈ నెల 27వ తేదీన మాధవనగర్ కాలనీలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, కార్యదర్శి యాదయ్య గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఆహ్వానం



**ఎల్‌బీ నగర్, మార్చి 26 (నగర నిజం):** శ్రీరామనవమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావలసిందిగా స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి దేవాలయ ఈవో లావణ్య అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. దేవాలయంలో సంప్రదాయంగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఈ ఆహ్వానం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు. వేద పండితులు చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## ఏప్రిల్ 2న కర్మన్‌ఘాట్ నుంచి తాడ్‌బండ్ వరకు వీర హనుమాన్ విజయ యాత్ర

**ఎల్‌బీ నగర్, మార్చి 26 (నగర నిజం):** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ వివేకానందనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఉదయం 8 గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమయ్యే ఈ బైక్ ర్యాలీ తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగనుంది. ఈ యాత్రను సాయిధామము పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానందప్రభుజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించ నున్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని హిందూ ఐక్యతే లక్ష్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశం, ధర్మం కోసం సాగనున్న ఈ యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కేంద్ర అధికార ప్రతినిధి డా. రావినూతల శశిధర్, జిల్లా అధ్యక్షులు టీ. పురుషోత్తం, విభాగ్ కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, సంఘటన మంత్రి సాయిరామ్, సంస్కార శిక్షణ ప్రాంత ప్రముఖ్ బొడ్ల మల్లికార్జున్, సహ కార్యదర్శి సంజయ్ కుమార్ శర్మ, బజరంగ్ దళ్ సంయోజక్ సాయి ప్రసాద్, వాల్దాసు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## మాధవనగర్ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తీన్మార్ మల్లన్నకు ఆహ్వానం

**ఎల్‌బీ నగర్, మార్చి 26 (నగర నిజం):** కర్మాంఘట్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నను ఆహ్వానించారు. గురువారం ఉదయం ఆయనను కలిసి కాలనీ సంఘం అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, ఎల్‌బీ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్, ఎమ్మా బాషా, పల్లెల నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చందన స్కూల్ వార్షికోత్సవ సంస్కృతిక వేడుకలు





**చౌటుప్పల్ 26 మార్చి (నగర నిజం) :** చౌటుప్పల్ స్థానిక చందన స్కూల్ వార్షికోత్సవ సంస్కృతిక, బహుమతి ప్రధానోత్సవం నిర్వహణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ స్వాగత ఉపన్యాసం చేస్తూ పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించడం జరిగినది. కార్యక్రమం ముఖ్య అతిథి చౌటుప్పల్ మండలం విద్యాశాఖ అధికారి గురువా రావు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులలో పఠనాసక్తి ని పెంపొందించాలని, బాల్యం నుండి ప్రశ్నించే మనస్తత్వమును అలవాటు చేయాలని, అదేవిధంగా సమతుల ఆహారాన్ని అందజేయడం జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. మొబైల్స్ నుండి టీవీ కార్యక్రమాల నుండి కొంత దూరంగా విద్యార్థులను ఉంచాలని, విద్యార్థులకు విద్య తో పాటు ఆట,పాట మాట సృజనాత్మకతను కల్పించాలని అన్నారు. విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులలో చక్కటి సౌశీల్యమును పెంపొందించుటకు తల్లిదండ్రులు విద్య నేర్పే గురువులు పాఠశాల యాజమాన్యం, కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలు గా చక్కటి విద్యను అందిస్తూ కాలానుగుణంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పిల్లల తల్లిదండ్రులలో చైతన్యం తీసుకుని రావడానికి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు దండ అరుణ్ కుమార్ , ప్రైవేటు కళాశాలల యాజమాన్య జిల్లా అధ్యక్షులు శంకర్, వైద్యులు పాశం శివ కుమార్ ప్రముఖ చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్ ఉపాధ్యాయ వర్గం,పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఒక నియోజకవర్గానికి మూడు కమీషనరేట్లా....?

## అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







- **హైదరాబాద్ లో కలవడానికి ససేమిరా అంగీకరించేది లేదన్న ప్రకాష్ గౌడ్**
- **సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ లో రాజేంద్రనగర్ ను చేర్చాలని డిమాండ్**
- **పరిశీలిస్తామన్న మంత్రి పొంగులేటి**

**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** ఒక అసెంబ్లీ నియోజకవర్గాన్ని మూడు కమీషనరేట్ల పరిధిలో చేరుస్తారా అంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కడిగి పారేశారు. తమను సంప్రదించకుండానే ప్రభుత్వం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కొత్త భాగాన్ని హైదరాబాద్ సిటీ కమీషనరేట్, మరికొంత భాగాన్ని సైబరాబాద్, మిగతా భాగాన్ని ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ పరిధిలో చేర్చడం విడ్డూరంగా ఉందని ప్రకాష్ గౌడ్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో చేర్చడాన్ని ఎట్టి పరిస్థితులు అంగీకరించే ప్రసక్తే లేదని ప్రకాష్ గౌడ్ తేల్చి చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గురువారం నాడు జరిగిన చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రకాష్ గౌడ్.... రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని మూడు పోలీస్ కమీషనరేట్ల పరిధిలో చేర్చడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని చేర్చితే అంగీకరించే ప్రసక్తే లేదని ప్రకాష్ గౌడ్ తేల్చి చెప్పారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గాన్ని మూడు కమీషనరేట్ల పరిధిలో చేరిస్తే పాలనాపరమైన ఇబ్బందులు వస్తాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు కమీషనరేట్ల పరిధిలో చేర్చడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని ఆయన వాపోయారు. నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో ప్రజలు ఈ విషయంపై నిలదీస్తే తాను సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొందని ప్రకాష్ గౌడ్ వాపోయారు. ఈ నేపథ్యంలో పాలనాపరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఉన్న మాదిరిగానే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ పరిధిలోనో లేక ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ పరిధిలోనో చేరిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కుండ బద్దలు కొట్టారు. దీనికి స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ఆ విషయాన్ని పరిశీలిస్తామని సభలో హామీ ఇచ్చారు. మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్ లో బాధితులకు ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయాన్ని గతంలో తాను అనేకసార్లు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రకాష్ గౌడ్ గుర్తు చేశారు. అయితే అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు హనుమాన్ నగర్ వాసులకు ప్రభుత్వ భూమిని కేటాయించలేమని సాక్షాత్తు అప్పటి మంత్రి కేటీఆర్ చెప్పారని అయితే ఇటీవల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి హనుమాన్ నగర్ వాసులకు ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పడం శోచనీయమన్నారు. సవితా ఇంద్రారెడ్డి అక్క చెప్పినట్లుగా బాధితులకు ఇండ్లు నిర్మించి ఇస్తే సంతోషమేనని ప్రకాష్ గౌడ్ వ్యాఖ్యానించారు.



# మహిమగల క్షేత్రంలో మంటగలుస్తున్న పరిశుభ్రత: పట్టించుకోని అధికారులు.. భక్తుల ఆవేదన!

**వలిగొండ, మార్చి 26 ( నగర నిజం)**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ( వెంకటాపురంగుట్ట పైన అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. వందల కిలోమీటర్ల దూరం నుండి స్వామివారి దర్శనం కోసం వచ్చే వేలాది మంది భక్తులకు గుట్టపై నెలకొన్న దుస్థితి తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రం తన పూర్వ వైభవాన్ని కోల్పోతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలుషితమైన కోనేరు.. మాయమైన 'మహిమ'!?గతంలో ఈ గుట్టపై ఉన్న కోనేరు (గుండం) అత్యంత పవిత్రమైనదిగా విరాజిల్లేది. ఆ నీటిని పంట పొలాల్లో చల్లుకుంటే తెగుళ్లు పోతాయని, జ్వరాలు వచ్చిన వారు ఆ నీటిని తాగితే నయమవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కోనేరు నీరు పులిహోర శిథిలాలు, వ్యర్థాలతో నిండిపోయి కలుషితమైంది. కనీసం స్నానం చేయడానికి కూడా వీలులేకుండా నీరు దుర్వాసన వెదజల్లుతోంది.స్పందించని అధికారులు.. మొండికేస్తున్న ఈవో?క్షేత్రంలో నెలకొన్న



ఈ దారుణ పరిస్థితులపై స్థానిక భక్తుడు మల్లేశం గతంలో పలుమార్లు దేవాదాయ శాఖ కమిషనర్ కు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆలయ ఈవో కు విన్నవించినా కనీస స్పందన లేదని ఆయన మీడియా ముందు వాపోయారు.?"అప్పట్లో ఎడ్లబండ్లు కట్టుకుని వేలాది మంది భక్తులు వచ్చి చెట్ల కింద సేదతీరేవారు. గుట్ట ఎప్పుడూ జనసందోహంగా ఉండేది. కానీ ఇప్పుడు అపరిశుభ్రత భరించలేక భక్తుల రాక గణనీయంగా తగ్గిపోయింది" అని మల్లేశం ఆవేదన చెందారు.?ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకోవాలిమహిమగల ఈ క్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు స్వయంగా గుట్టను సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశుభ్రత ఎలా ఉందో పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గుట్టపై పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, కోనేరును ప్రక్షాళన చేయాలని వేడుకుంటున్నారు.ముఖ్య డిమాండ్లు:?ఆలయ కోనేరు (గుండం) లో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలి.గుట్ట పైన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించి, పరిశుభ్రతను పాటించాలి.నిర్లక్ష్యం వహిస్తున్న ఆలయ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ వార్తా కథనం అధికారుల కళ్లు తెరిపించి, మత్స్యగిరి క్షేత్రానికి పూర్వ వైభవం తీసుకువస్తుందని ఆశిద్దాం.

# కిష్టాపూర్‌లో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

- **ట్రాక్టర్ యజమానులకు వాల్టా, పీడీ చట్టాలపై అవగాహన**
- **ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక**
- **గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులకు సూచనలు**

**తాసిల్దార్ ఆదేశాలతో ప్రత్యేక చర్యలు ప్రారంభం**



మెదక్ బ్యూరో: నగర నిజం : తాసిల్దార్ తూప్రాన్ గారి ఆదేశాల మేరకు కిష్టాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ట్రాక్టర్ యజమానులను గ్రామ పంచాయతీ కార్యాలయానికి పిలిపించి, వాల్టా యాక్ట్ మరియు పీడీ యాక్ట్‌లపై అవగాహన కల్పించారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అధికారుల ద్వారా హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. ఇకపై ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులకు ఈ విషయాలను వివరించి, అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ బ్యూరో : నగర నిజం : తేదీ 26-3-2026**జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోఏప్రిల్ 1 నుండి 100% ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు.పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నవమి వేడుకలకు ముస్తాబైన అమ్మపల్లి దేవాలయం





- **రాములోరి కళ్యాణానికి సర్వం సిద్ధం**
- **చారిత్రాత్మక అమ్మపల్లి ఆలయం వేదికగా నేడు శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు**

**రాజేంద్రనగర్, మార్చి 26 (నగరనిజం ప్రతినిధి):** శుక్రవారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల కోసం శంషాబాద్ సమీపంలోని చారిత్రాత్మక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం ముస్తాబయింది. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని అమ్మపల్లి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ వద్ద గల చారిత్రాత్మక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది.తెలంగాణలో సుప్రసిద్ధ భద్రాచలం ఆలయానికి పోటీగా మరో భద్రాచలం ఆలయంగా అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం పేరుగాంచింది. ఈ నేపథ్యంలో అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలు కమనీయంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శుక్రవారం ఉదయం జరిగే రాములోరి కళ్యాణ వేడుకలను తిలకించడానికి శంషాబాద్ నుండే కాకుండా హైదరాబాద్ జంట నగరాలు, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారు.వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు వివిధ రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. శ్రీరామనవమి వేడుకలకు హాజరయ్యే వేలాదిమంది భక్త జనానికి అమ్మపల్లి ఆలయం ఆవరణలో అన్నదానం నిర్వహిస్తారు. భక్తులు భారీగా తరలిరాలను నేపథ్యంలో వేసవికాలం దృష్ట్యా అమ్మపల్లి ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు నవమి వేడుకలకు భక్తులు వేలాదిగా తరలిరాలను నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ కమీషనర్ సుధీర్ బాబు ఆదేశాలతో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపడుతున్నారు.

# ఉద్యోగాల నోటిఫికేషన్ జాడ మరిచిన రేవంత్ సర్కార్

**నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** కొల్లాపూర్ మండల కేంద్రంలో ఈరోజు ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో నిరుద్యోగ యువతకు కేటాయించవలసిన బడ్జెట్లో నిధుల్ని కేటాయించాలని జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని ఉద్యోగాల భర్తీకై తక్షణమే నోటిఫికేషన్లో ఇవ్వాలని యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని క్రీడారంగానికి వెయ్యి కోట్లు కేటాయించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ని విడుదల చేసి అమలు చేయాలని వివిధ డిమాండ్లతో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా అరెస్టు చేయడం జరిగిందని వారన్నారు రాష్ట్రవ్యాప్తంగా నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్న ఉద్యోగాలు భర్తీ చేయడానికి చేతగాక ఉద్యోగాలు కావాలని అడుగుతా ఉన్నట్టు యువతపై అక్రమ మహారాష్ట్రం చేసి కేసులు పెట్టడం సరికాదన్నారు రాష్ట్ర నాయకత్వం పైన దాడి చేయడం రాక్షసంగా వ్యవహరించిన పోలీసుల పైన కఠినంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు.




Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE